# ఇంజనీర్లు సృజనాత్మకతతో ముందుకు సాగాలి




డెంకాడ, సెప్టెంబర్ 15(ఆంధ్రప్రభ): సమాజ అవసరాలతో సమన్వయం చేస్తూ ప్రపంచానికి ఉపయోగపడాలని విశాఖపట్నం సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారీ టైం అండ్ షిప్ బిల్డింగ్ సి ఈ ఎం ఎస్ జనరల్ మేనేజర్ సభ చాచి ముజు మాబ్జర్ అన్నారు.లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఇంజినీర్ల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. సమాజ అభివృద్ధి , సాంకేతిక ప్రగతికి ఇంజినీర్ల చేసిన కృషిని గుర్తిస్తూ ఈ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. వి.వి. రామా రెడ్డి అధ్యక్షత వహించారు. ఇంజినీర్లు సృజనాత్మకతతో ముందుకు వచ్చి సాంకేతికతను సమాజ అవసరాలతో సమన్వయం చేస్తూ ప్రపంచానికి ఉపయోగపడాలని ఆయన పిలుపునిచ్చారు.సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ (సి ఈ ఎం ఎస్), విశాఖపట్నం జనరల్ మేనేజర్ సబాసాచి ముజుమ్దార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, యువ ఇంజినీర్ల సృజనాత్మకతను ప్రశంసిస్తూ, భారతదేశం కొత్త సాంకేతికతలను ఆహ్వానిస్తూ ఉత్సాహభరితమైన దశలో ముందుకు సాగుతోంది అని అన్నారు.లెండి ఇన్స్టిట్యూట్ కార్యదర్శి కె. శివరామ కృష్ణ మాట్లాడుతూఅన్ని అన్ని రంగాలలోఅభివృద్ధి చెందుతున్న ఇంజినీర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి సామర్థ్యాలను పెంపొందించుకుని పరిశ్రమలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్ల (ఐ ఈ) సమన్వయకర్త డా. శ్రీధర్ మాట్లాడుతూ, నైపుణ్యంతో పాటు సరైన వైఖరి కలిగిన వారే అగ్రగాములు అవుతారని, విద్యార్థులు ఎల్లప్పుడూ ఉన్నతత సాధించడానికి కృషి చేయాలని ప్రోత్సహించారు.ఈ వేడుకల్లో భాగంగా ప్రాజెక్ట్ ఎక్స్పోను నిర్వహించారు, ఇందులో విద్యార్థులు తమ ప్రతిభను వివిధ నమూనాలు, ప్రోటోటైప్ల ద్వారా ప్రదర్శించారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. హరిబాబు తమ్మినేని, డా. అంజి రెడ్డి, విభాగాధిపతులు డా. రామారావు, డా. సతీష్ పుజారి, డా. సుబ్బరామయ్య, డా. ప్రసాద్, డా. రాజేందర్, వర్మ ,డీన్లు వసంత్, ప్రకాష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ వేడుక యువ ఇంజినీర్లలో సృజనాత్మకతను ప్రేరేపిస్తూ, సాంకేతికంగా శక్తివంతమైన, సుస్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి దారితీసే వేదికగా నిలిచింది.

# ఘనంగా ఇంజినీర్స్ డే

ఇంజినీర్స్ డే సోమవారం ఘనంగా నిర్వహించారు. భారతరత్న, ప్రముఖ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకుని, ఏటా ఈ కార్యక్రమం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పలు ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలు, అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్రను వక్తలు ప్రశంసించారు. అనంతరం ప్రాజెక్టుల రూపకల్పనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఇంజినీర్లను సత్కరించారు. – విజయనగరం, విజయనగరం అర్బన్, డెంకాడ



డెంకాడ: లెండి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న సెంటర్ ఎక్స్‌లెన్స్ ఇన్ మారిటమ్ అండ్ షిప్ బిల్డింగ్ జీఎం సబాసాచి



విజయనగరం అర్బన్: సీతం ఇంజినీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కళాశాల సిబ్బంది



విజయనగరం: జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ అసోసియేషన్ ప్రతినిధులు




డెంకాడ: మైక్రోసాఫ్ట్ ప్రొడక్షన్ మేనేజర్ మను కపూర్‌ను సన్మానిస్తున్న చింతవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్

